
శరభాంక లింగ శతకము



రచన:- శరభాంకుడు

క్రీస్తు శకం 1323 వ సం॥ (శా. శ. 1205 నుండి 1283 అగును)
నాటి తాళపత్రి గ్రంధాలనుండి సేకరించి వ్రాసిన పద్యాలు.

సిద్ధాంత, వ్యాస చారిత్రాత్మక పరిశోధనా గ్రంథము.

సంపాదిత, సేకరణాన్వేషణ.

"కవిరాజు, సాహితీ యువరత్న శ్రీశ్రీ అవార్డు గ్రహీత"

కావూరి శ్రీనివాస్.

కవి, వర్తమాన సినీ రచయిత.

శరభాంక లింగ శతకం

రచన

శరభాంకుడు

సంపాదకులు

కావూరి శ్రీనివాస్

నవోదయ యూత్ అసోసియేషన్

డి.నం. 468

నరావపేట

ప్రకాశకులు

కావూరి శ్రీనివాస్

శరభాంకలింగ శతకం

ప్రతులు : వేయి కాపీలు
ప్రచురణ సంఖ్య : 1

ప్రతులకు:
1. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, విజ్ఞాన్ భవన్ బ్యాంకు స్ట్రీట్
హైదరాబాద్ - 500 001

2. విజయా బుక్ డిపో
సుల్తాన్ బజార్, కోటి, హైదరాబాద్.

ముద్రితము :
పరమేశ్వరి ప్రింటర్స్, మెయిన్ రోడ్డు, సదాశివపేట.

మొగుడం పల్లి మహా సాయి బాబా

అవ్వ కల్యాణి మహా పీఠాధి పతి

శ్రీ శ్రీ శ్రీ మదనా నంద సరస్వతీ స్వామివారి కరకమల పాద పద్మములందుంచి —

మరియు

మహాకవి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత

పద్మభూషణ్ ఆచార్య డా॥ సి. నారాయణ రెడ్డి

గారి ఆశీస్సులతో.

—— కాపూరి శ్రీనివాస్.

నిరంతర శివ పూజా పరులు, వేదాంతి

నిరతాన్న దాత, సౌశీలులు-



కీ॥శే॥ శ్రీ గారేగట్టు మడెప్పగారు

సదాశివపేట

సందేశం

ప్రముఖ కవి శరభాంకుని తాళపత్రాలు సేకరించి సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించి ప్రచురిస్తోన్న కవిరాజు, సాహితీయువరత్న శ్రీశ్రీ అవార్డు గ్రహీత చిల్లకాపూరి శ్రీనివాస్ కి ఆశీస్సులు అందజేస్తున్నాను.

1320-23 వ సం॥ నాటి రెండవ ప్రతాప రుద్ర మహారాజు ఆస్థానములో కవిగా, ఆస్థాన పండితునిగా మంత్రి వర్గము లోని వాడిగా ఉంటూ ఆధ్యాత్మిక దృష్టితో శివుని పై రచించిన పద్యాలు చిరస్మరణీయం. ముందు తరానికి ఆ రచనలు ఆదర్శ ప్రాయం.

వర్తమాన సినీ కవి చి॥కాపూరి శ్రీనివాస్ ఎన్నో తాళపత్రాలను సేకరించి తెలుగులోకి అనువదిస్తున్న ప్రయత్నం పరిశోధనాత్మకంగానే కాక అభిరుచి మరియు ప్రవేశం కలిగిన ఆంధ్ర సాహితీ వేత్తల మనోభావాల్లో చి॥కాపూరి శ్రీనివాస్ చిరంజీవిగా వర్థిల్ల గలడని ఆశీర్వచనము.

ఇ.వి. రామనరసయ్య
M.A., M.Phill
సినీ నిర్మాత, లెక్చరర్
ప్రభుత్వ కళాశాల
హైదరాబాదు - 46.

చారిత్రాత్మక పరిశోధన

కావూరి శ్రీనివాస్ శరభాంకుని కవితల తాళ పత్ర గ్రంథాలు సేకరించారు. అవి సదాశివపేటలో గొరేగల్లు శరణప్ప గారి ఇంట్లో లభించాయి. శరభాంకుని కవిత్వ ప్రతిభ ఆధ్యాత్మిక మహాత్యం రెండూ గూడ ప్రశంసనీయం వేముల వాడ భీమకవివలె శివాను గ్రమున కవి శరభాంకుడుకూడా పేరు ప్రతిష్ఠలు సంపాదించారు.

రాజుగారి ఆస్థానంలో మంత్రిగా ఉన్నా, అన్నీ త్యజించి అడవికి పోయి అతని యొక్క విశృంఖల జీవితానికి కొత్త రూపు రేఖలను దిద్దుకున్నారు. రెండవ ప్రతాప రుద్రదేవ మహారాజు చంద్ర రేఖ అనే వనితను పంపి శరభాంకుని దైవ చింతన భగ్నం చేసినమా తన బిడ్డలే నిజమైన బిడ్డలు కారని ఆకాశం లోకి ఎగరేసి అదృశ్యంచేసిన మహానుభావుడు.

కవిగా శరభాంకుని పద్య శైలి బాల పరంపర పండితులకు పామరులకు ఆమోదయోగ్యం. శివభక్తుడిగా తన రౌద్ర భావాలు తరుచుచూపిన ఆయన కరుణ వల్ల ప్రతాప రుద్ర మహారాజు కూడా కష్టాల నుంచి దూరమై రాజ్యం పరిపాలించాడు.

శరభాంకుని తాళపత్ర గ్రంథాలు లభించడం తెలుగు సాహిత్యానికి అదృష్టం ఆయన పద్యాల్లో అన్నివృత్తాల్లో ఉన్నా ఒక్కొక్క వృత్తం నియమం మించి 4 పాదాలు పైగా ఉన్నాయి అయినా ఈ అధిక
పాదాలు భావ సంపూర్ణతకు దోహదం చేస్తున్నాయి.

శరభాంక లింగమా! అని స్వీయ నామధేయ మకుటంతో కవి రాసిన పద్యాలు ఆనాటి చరిత్ర కవితా శైలి పండితుల దృష్టి మనకి అర్థమవుతాయి కావూరి శ్రీనివాస్ కవే కాకుండా ఈ తాళ పత్ర గ్రంథ పరిష్కారం ద్వారా తెలుగు సాహిత్యానికి పరిశోధకుడిగా ఎనలేని సేవ చేసారు. వారికి ఈ శరభాంక లింగ శతకం ప్రచురణ సందర్భంలో నా హృదయ పూర్వక శుభా కాంక్షలు. మరిన్ని విధాల శ్రీనివాస్ ఇంకా కొత్త పరిశోధనలు తెలుగు సాహిత్యానికి అందించ గలరని ఆయన ప్రతిభ ప్రశంసనీయమైనదని
ఉద్ఘాటిస్తూ ఆతని సాహిత్య విజయం ఆకాంక్షిస్తున్నాను.

కళాప్రపూర్ణ, డా॥ పోతుకూచి సాంబశివరావు
విశ్వసాహితి, 1-3-1-18/4, కవాడి గూడ, కల్పనా టాకీస్ దగ్గర,
సికింద్రాబాద్ - 80. ఫోన్ : 7533177.

ఆశీః

శరభాంకేశ్వర దివ్య తత్త్వకథనా సంశీలనా భాగ్యమున్

వరపూర్వోన్నత తాళపత్ర కవితా ప్రాకట్య దీక్షా రతున్

భరమై వాఙ్మయవీథి సారథంబై భాషావధూటీ మధూ

త్కరమై ధూర్జటి సంచి కాచెడు కృపన్ కాపూరి శ్రీవాసునిన్.

By

Dr. ధూళిపాళ మహాదేవమణి
రీడర్
A.Y.S. కళాశాల - పదవం
రాజమండ్రి

INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY BEGUMPET, HYDERABAD.

ఆశీస్సులు

కాపూరి శ్రీనివాస్ కవి. సాహితీ లోకంలో పలువురి మన్ననలు పొందారు. 'హృదయ వివాదాలు' రాసినారు 'కవీశ్వరుడి కథనం' రాస్తున్నారు. తెలుగు సాహితీ లోకంలో మరుగున పడి ఉన్న అరు తాళపత్ర గ్రంథాలను సేకరించి జాగృతి పత్రిక ద్వారా వ్యాసాలుగా రాసి వెలుగులోకి తెచ్చి ఎన్నో అవార్డులను రివార్డులను అందుకున్న సాహితీ మూర్తి.

1320 - 23వ సం॥పు (రెండవ ప్రతాపరుద్రదేవ మహా రాజు) నాటి శరభాంకుడనే కవి రాసిన 'శరభాంక లింగ శతకం' పైపరిశోధన చేస్తూ తెలుగు ప్రాచీన సాహిత్యంలో కొత్త వెలుగు ప్రసరింపడానికి కృషి చేస్తున్నారు.

తెలుగు సాహిత్య చరిత్రను అవలోకనం చేసుకుంటే తెలంగాణాకు ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో సున్న ప్రత్యేక స్థానం కన్నులకు స్పష్టంగా కనిపిస్తుంది. ఎందుకంటే తెలంగాణాలో ప్రతి గ్రామంలో తాళపత్ర (తాటాకుల) గ్రంథములు లేని ఊరు లేదు. శేషాద్రి రమణ కవులలో ఒకరైన శ్రీ దూపాటి వెంకట రమణాచార్యులు తమ సాహిత్య జీవనమును పూర్తిగా తెలంగాణామునకు అంకితం చేసారు. తెలంగాణా జిల్లాలలోని తాళపత్ర గ్రంథాలను, శాసనాలను అన్వేషించి, పరిశోధించి బహుప్రయోగానకు గురిచైరి తెలంగాణామునకు వీరు ఎంతో సేవ చేసినారు. వారి అడుగు జాడలలోనే కాపూరి శ్రీనివాస్ పయనిస్తున్నారు. చరిత్రకు సంబంధించిన తాళపత్ర గ్రంథాలను పరిశీలించి, పరిశోధించి సంక్షిప్త, సిద్ధాంత, చరిత్రాత్మక వ్యాస రూపాలుగా అందిస్తోన్న కాపూరి శ్రీనివాస్‌ని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను. మా ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం కూడా కాపూరి సాహిత్య సేవను ప్రశంసిస్తుంది.

పి.సత్యనారాయణ,

Regional Director.

IGNOU Regional Centre

CESS Building, Begumpet

Hyderabad - 500 016.

శభాష్ శ్రీనివాస్

నాకు మొదటినుండి పరిశోధనలంటే ఇష్టం గతం త్రవ్వకాలలో నుండి చరిత్రకి సాక్ష్యాధారాలు లభిస్తే వాటిని వ్యయప్రయాసలకోర్చి సేకరించి, ఆవివరాలను తమ సాహిత్యంద్వారా మనకి అందించే పరిశోధకులంటే మరీఇష్టం అందుకే కాపూరి శ్రీనివాస్‌గారు ఎప్పుడు కలిసినా నాకు ఎంతో ఆనందంగా వుంటుంది. ఎన్నో కొత్త విషయాల్ని చెపుతుంటారు. ఎప్పటెప్పటివో తాళపత్ర గ్రంథాలు తీసు కొచ్చి చూపిస్తుంటారు. ఆయన చిత్తశుద్ధి, పరిశీలనా దృక్పథం నాకు ఆదర్శంగా అనిపిస్తుంటుంది నాపరిశోధనారచనలకు, ఆయన పరిశోధనా రచనలకు ఎంతో వ్యత్యాసమున్నా! తాను ఉద్యోగం చేస్తున్న వూళ్ళో కేవలం ఉద్యోగం చేస్తూ భుక్తి గడుపుకోవడంతో తృప్తి చెందక సదాశివపేటలో దొరికిన క్రీ.శ 1323 నాటి తాళపత్ర గ్రంథాలు దొరికితే వాటి ఆధారంగా శరభాంక లింగ శతకాన్ని పరిష్కరించారు శ్రీకాపూరి శ్రీనివాస్. తాళపత్ర గ్రంథాల్నికూడా భద్రపరిచి ముందు తరాల వాళ్ళకి ఈ సంపదనందించాలనే ఆయన ఆశయం హర్షించతగ్గది.

కాపూరి శ్రీనివాస్ గారు కవే కాకుండా, కథారచయిత, వ్యాసకర్త, వర్తమాన సినీ గేయరచయిత ఇదే ఉత్సాహంతో ముందుముందు ఇలాంటి మరిన్ని రచనలని తెలుగు సాహిత్యంలో చిరస్థాయిని కల్పించడానికి కృషి చేయడంతో పాటు, వీటిస్ఫూర్తితో మంచి రచనలను చేయాలని ఓ సాహిత్యాభిమానిగా కోరుకుంటూ, అందుకు భగవంతుడు ఆయనకి అన్ని అనుకూల పరిస్థితుల్ని ప్రసాదించాలని వేడుకుంటూ, కాపూరి శ్రీనివాస్‌గార్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

వేదగిరి రాంబాబు

ప్రస్తావిక

విశ్వ వాఙ్మయములో స్తోత్ర వాఙ్మయమునకు మిక్కిలి ప్రాధాన్యత తో పాటు ప్రాశస్త్యత కూడ కలదు. భక్తుడు స్వగుణానుగుణముగ ఆయా దేవతల వలన సిద్ధికై అభిముఖీకరణ మొనరించుకొనుట కే త్రైక సాధనముగా స్తోత్రమునకు ప్రాధాన్యతనిచ్చెను. హరిగుణగాన పరాయణుడు, సకల కళ్యాణగుణుడగు నారదునికి శ్రీమన్నారాయణుడు తననివాసమును సూచిస్తూ ఇట్లనెను 'మద్భక్తా యత్రగాయంతి తత్రతిష్ఠామి నారద' అని. నేను వైకుంఠాది దివ్య స్థలముల నాశ్రయించక నాభక్తులు గాన మొనర్చిన ప్రదేశమునందే ఉండెదను అని అన్నందున భక్తిగానమునకు దైవమందు దృఢా ధ్యవసాయముకల్గినది.

అతిప్రాచీనమైన ఆదివాఙ్మయమగు ఋగ్వేదమున 'అగ్నిమీళే(డే) పురోహితం యజ్ఞస్యదేవ మృత్విజమ్ హోతారం రత్న ధాతమమ్' అని వేదోరూపమున భగవంతుని సర్వసహాయముచేసి స్తోత్రరూప వాఙ్మయమునకు ఋగ్వేదము ప్రాతిపదికమైనది దాదాపు వేయి ఋక్కులు స్తోత్రరూపము గనుండి రాగయుక్తగానముచే సామభాగములైనవి.

ఆదిశంకరుల శివానందలహరి, లక్ష్మీ నృసింహ కరావలంబాది స్తోత్రములతో ప్రసిద్ధములు ఈ విధముగా స్తోత్రవాఙ్మయము వల్లన దశనుండి ఫలసిద్ధి వరకు లోకాను గ్రహకారకముగా అభివృద్ధినందినది.

లౌకిక వాఙ్మయమునకూడ వాల్మీకి కోకిల హరికి సుధామయము గ్రోలి కూజా శాఖాధిరోహించి పంచమస్వరమున గానమొనర్చినది శ్రీమద్రామాయణము. అష్టాదశపురాణకర్తలగు వ్యాసభట్టారకులు తన వాక్శుద్ధతకొరకు ఈవిధముగా విశ్వయించు కొనిరి 'అవర్ణ్యార్థవ కాంతార పరివర్తన పాంసులాం, వాచం శౌరికథాలాప గంగయేవపునీమహే' అని తనవాక్కు దోషము తొలగ మరియే పుణ్యప్రదేశములందిరుగుట ద్వారా పాపక్షయముకష్ట మంటునది. అట్టి వాక్కునకు భగవద్గుణగాన ధన మనెడి గంగ తో పవిత్రీకరణమొనర్చుకొందును అని ఈవిధముగా క్రమాను గతముగా అధునాతన వాఙ్మయము వరకు స్థిరిని చేరినది స్తోత్ర వాఙ్మయము.

దేశభాషలలోను ఈ స్తోత్ర వాఙ్మయము వివిధ రూపములలో లభించుచునే యున్నది. కీర్తనలు, శతకములు, దరువులు, వచనములు దండకములు, సప్తపదులు, అష్టపదులు, కృతులు 'పాటలు' మొదలగునవి.

ప్రకృతమునుసరించి పరిశీలించినచో సంగీతము మాహాత్మ్యం పరమ్యాత్మస్తవ వ్యాఖ్యయంచే మాహాత్మ్య మధురం అన్యథాలోచనామృతం అహో మధుర సంగీతము అలోచనామృతమాహాత్మ్యమునందు విశ్వాసం చేసి ఆసక్తులగువారు ముక్తిలేయగుచున్నారు. ఈ శుభాంకితంగ సంకలనం చేసినవి దేవతా ధనమాదుల గూర్చి వివిధ పండిత, విమర్శకుల యభిప్రాయములు చక్కగా యుందు పొందు పరచబడినవి. ఏ దివ్యశాస్త్రసంశోధన సాధనంకనిరత కృషిసలుపుచున్న కవిరాజ, సాహిత్యమునర్చు శ్రీశ్రీ ఆచార్య ప్రమోద విశాఖపురి శ్రీనివాసులుగారి అభీష్ట సిద్ధికి తగిన శ్రీ శ్రీనివాసుడు అభంగురవభూతిని(వ్యగులు) ప్రసాదించుగాక.

ఇట్లు

పి. వేంకట నరసింహాచార్యులు

తెలుగు పండితులు

సదాశివ పేట.

కాపూరి కృషి

శ్రీ కాపూరి శ్రీనివాస్ గారు పూర్వీకుల చరితను వారి పద్య, గద్య రచనలను సంగ్రహించి, కృషితో విశదీకరించి, ఆంధ్ర సాహిత్యానికి కొత్త మెరుగు నిచ్చారు. ఇలాంటి తత్ గ్రంథాలను వెలుగులోకి తీసుకురావడం చాల గర్వనీయము.

నా బాల్యమిత్రుడైన గొట్టిగొట్టు శరణప్పగారి చరితము ప్రశంసనీయము. వారి తండ్రి అగు శ్రీ॥శ్రీ॥ మడెప్ప గారు సదా శివకీర్తనము చేయుచు సత్సంగసహితుడై తత్వవిచారము, వేదాంతచర్చ, చర్చలుడై వెలయుచుండెడు వారు. వారు సంగ్రహించిన తాళ పత్రగ్రంథాలు, స్వేవాలు పద్య, గద్య రచనలు చాల అరుదైన సాహిత్యాలు, వాటిలోని అమూల్యరచనయే ఈ శరభాంక లింగ తాళపత్రగ్రంథము.

ఈ గ్రంథము చాల విశ్లేషణ గల పద్యకావ్యము నిగూఢార్థ సమ్మిళితమై యదార్థ గాథలను వక్షురిత్రదాయులకు స్పష్టముగ తేటతెల్లమగు నట్లు విశదీకరించబడినది. ఇందులో ప్రత్యేకముగ 6వ, 8వ, 12వ 36వ, 43వ, 48వ, 49, 60వ, 63వ, 98వ, 102వ పద్యములు చాలా విశిష్టార్థములతో పూరించబడి ఉన్నవి. సరళమైన భాషలో సామాన్యుడికి అర్థమగునట్లుగ వ్రాశారు శరభాంకులవారు. భావార్థాన్ని గ్రహించి మననం చేసుకుంటె వాస్తవికతను గ్రహించ కలుగుతాము. అలాంటి మహోన్నత బోధనలు, తత్ గ్రంథాలు లభ్యము కావడము అరుదైన అదృష్టముగ భావించి శ్రమతో సంగ్రహించి విపులీకృతము గావించి, మరుగున పడిన మాణిక్యాన్ని వెలికి తీసి, శ్రమించి పెద్దల మన్ననలు పొంది, వారి ఆశీస్సులతో వెలుగులోకి అడుగిడుతున్న సాహితి ప్రియుడు చి॥కాపూరి శ్రీనివాస్ వారి ఆశయాలకనుగుణంగ భావ గర్భితమైన రచనలు లభ్యమై సదా సాహిత్యాన్వేషణలో నిమగ్నమై భగవదానుగ్రహము వారిపై ఉండవలసినదిగ కోరుచున్నాను.

వారు రచించి ముద్రించిన 'హృదయ నినాదాలు సాహితీవేత్తల మన్ననలు పొందింది; అముద్రితరచనలు, గేయాలు, కథలు, నాటికలు ఎన్నో వ్రాశారు, అవి కూడ క్రమేణ ముద్రితములై ప్రజాదరణ పొందగలవని ఆశించుచున్నాను.

ఇట్లు

డా॥ బి. మనోహరగుప్త

సదాశివపేట

ప్రేమాభిమానంతో

సోదరుడు శ్రీ కావూరి శ్రీనివాస ప్రాచీనాంధ్ర సాహితీపరుల సమగ్రమైన సమాచారము క్రమపద్ధతిలేని వారి జీవిత వివరణాదులను సేకరించి చరిత్ర గర్భములో మిగిలి పోయిన ఎందరో మహాకవుల కృషిని వెలుగులోకి తెచ్చారు.

రెండవప్రతాపరుద్రమహారాజు ఆస్థానములో కవిగా, పండితుడుగా, మంత్రిగా యుండి కేవలం కవిగానే గాకుండా భగవదనుగ్రహంతో అష్టసిద్ధులను పొంది వాటిని ప్రదర్శించిన మహాత్ముడు, కవి శరభాంకుడు. అట్టి కవి శరభాంకుని జీవిత విశేషాదులపై అనేక పుస్తకాలను ఆధారాలను తాళపత్రగ్రంథాలను చదివి విశ్లేషించి పుస్తకరూపంకూర్చిన కావూరి శ్రీనివాస గారు ధన్యులు. కాల గర్భములో మరుగున పడి వెలుగుకు నోచుకోని ఎందరో మహాకవుల రచనలను, జీవిత విశేషాలను వెలికి తీసిన చరిత్రకారుడు యువకుడు 'కావూరి' మున్ముందు మరెన్నో యిలాంటి ప్రయత్నాలు, పరిశోధనలు గావించి తెలుగు సాహితీ లోకానికి సేవలందించాలని, అందిస్తారని ఆశిస్తున్నాను. 'శరభాంక' కవి శతకమును క్రమ పద్ధతిలో సాహిత్యాన్ని సామాన్య జనావళి ముంగిటకు తీసుకు వెళ్ళటం, లోకోపయోగమునకై అందుబాటులోకి తేవటం చాలా సంతోషించ దగ్గ విషయము. సోదరుడు శ్రీనివాసుకు భగవంతుడు దీర్ఘాయురారోగ్యములు కటాక్షించి ఇంకా అభివృద్ధిని ఇప్పించుచుండు గాక.

శ్రేయోభిలాషి
చింత ప్రభాకర్.
చైర్మన్.

Chinta Prabhaker
Municipal Chair Person,
SADASIVPET MUNICIPALITY
Medak Dist - 502 291. (A.P)

ఆశీర్వచనం

డియర్

శివా! నీవు రాసిన 'హృదయ నినాదాలు' చదివాను నీవు పరిశోధించి సంపాదించిన 1323వ సం|| నాటి తాళపత్ర గ్రంథాలనుంచి సేకరించిన శివభాంక లింగ శతకాన్ని కూడా చదివాను. చాలా సంతోషం. పుస్తకంగురించి రాయడం అంటే ఏం రాయమన్నా, మహాకవి డా||సి. నారాయణరెడ్డి గారి ఆశీస్సులు అందుకున్న నీకు నా ఆశీస్సులు అక్కరలేదనుకుంటాను. అయినప్పటికీ నీవు బాధపడకుండా ఏదో చిన్న సందేశాన్ని ఆశీర్వచనంగా పంపుతున్నాను. నేను హైదరాబాదులో ఆచార్య డా||సి. నారాయణరెడ్డిగారిని పరిచయంచేసే అప్పుడు వర్ధమాన పిల్ల కవిగా నిన్ను పరిచయంచేశా, నీవు చాలా ఎదిగి ఆయన చేతుల మీదుగా కళారాధన యూత్ అవార్డు, స్ఫూర్తి ప్రతిభా అవార్డ్, సాహితీ యువరత్న (విశ్వరచన వారి), బిరుదు వగైరా సన్మానములు అందుకున్నందుకు అన్నగా సంతోషిస్తున్నాను. ఆయన గారి హస్తవాసి ద్వారా ఇంకా నీవు ఎదగాలని కోరుకుంటున్నాను.

చిన్నప్పుడు డాబాపైన సెట్టిపేటలో వెంకటేశ్వర సుప్రభాతం రామాయణ మహాభారతాలు గురించి తాతయ్య చెప్తున్నప్పుడు 'దేశ దేశే కళత్రాణి దేశే దేశేచ బాంధవాః తంతు దేశం న పశ్యామి యత్ర భ్రాతా సహోదరః' అని వాల్మీకి రామాయణంలో చెప్పినట్లుగా (దేశ దేశములలో భార్యలు దొరకవచ్చు ఏ దేశంలోనైన బాంధవులు ఉండొచ్చు కాని ఒక తల్లి గర్భంనుండి ఉద్భవించిన తమ్ముడు ఎక్కడ లభించునని శ్రీరాముడు అనుకున్నాట్లు ఆవాక్యం నాకు గుర్తుండి పోయింది. అలాగే నాకంటే 16 సం|| తరువాత నాకోసం పంచుకు పుట్టిన నీవు ఇలా కవిగా రచయితగా ఎదిగి నందుకు చాలా సంతోషం.

చిన్న నాటి నీ చిలిపి అల్లరి చేష్టలు చూసి అమ్మానాన్న నేనుందరం ఆప్యాయంగా మందలించినా వినక, అల్లరిని చలిని సాహిత్యాన్ని (కవిత్వాన్ని) ఆత్మీయతా భావాన్ని నీ హృదయంలో నింపుకున్న శివగాడివి, తెలుగు కవిత్వ సాహిత్యం గురించి నాకు అంతగా తెలియక పోయినా What is poetry but the thought and words in which emotion spontancously embodies it self. కవిత్వము భావా వేశము తనంత తాను తాల్కొటి సహజ శబ్దార్థ స్వరూపమేగాక మరి ఏమిటి? అని JOHN STUART MILL వక్కాణించినట్లుగా కవిత్వనిర్వచనం నీలోనూ కొంతెంగా ఉండనటానికి నిదర్శనం. ఇంకా నీవు ప్రాచీన సాహిత్యాన్ని చదువు ఇంకా!! ఇంకా!! చదవాలి. రాయడం కంటే చదవటానికే కేటాయించుకో, నీవురాసిన కవితలు, కథలు, నాటికలు, గేయాలు, వ్యాసములు వగైరా 40 గ్రంథాలు పక్కన పెట్టి నీవు సేకరించి పరిశోధించిన నాటి ప్రాచీన తాళ పత్ర గ్రంథాలను వెలుగులోకి తేవాలి ఇదే నా కోరిక ఇదే నేను మీ వదిన కోరుకునేది.

ఇంత కంటే ఏమీ వ్రాయలేను సదా అన్ని వేళలా నీ అభివృద్ధిని కాంక్షించే.

ప్రేమతో నీ అన్నయ్య

A.K. Hemuchandra,

Vice President & Deputy Managing Director,

Sonata Software Limited,

N.R. Colony, BANGALORE - 019.

స్పందన

శరభాంక లింగ శతక తాళపత్ర గ్రంథప్రతి శ్రీ గోరే గట్టు శరణప్ప ద్వారా 'కవిరాజ విహారి యువరత్న' శ్రీ శ్రీ ఆచార్య గ్రహీత చి॥ కావూరి శ్రీనివాస్ పొందినప్పుడు ఎంత సంతసించి యుండునో అంతకు మించిన అనుభూతి ఆనందము నాలో యీ ప్రతిని చూచినప్పుడు కల్గడము నా అదృష్టము. నేను కవిని కాను. కళా రాధకుడ్ని. అనుగ్రహించిన శ్రీ శ్రీనివాస్ దీనిపై నా అభిప్రాయాన్ని తెలుపుమనడంతో నిజానికి నా ఉత్సాహం కెరటాల్లా పొంగింది. కాని పరిస్థితుల ప్రభావంతో నేను ఆ ప్రతిని క్షుణ్ణంగా చదువ లేక పోవడం, సకాలంలో నా అభిప్రాయాన్ని అతనికి అందించ లేక పోవడంతో ఒక విధంగా తన మనసుకు బాధ కల్గించినందులకు క్షమించ గోరుచున్నాను.

తను అన్ని విధముల శ్రమకోర్చి ఈ శతక బీజము కాల గర్భములో లీనమై పోకుండా తనదైన రీతిలో మూడుపువ్వులు ఆరు కాయలుగా పెంచి నిస్వార్థంగా లోక కళ్యాణానికి అందించిన యీ యువకవిని ఆ ఏడు కొండల శ్రీనివాసుడు దీవించి మహాకవిగా మార్చమని ప్రార్థిస్తున్నాను. ఇది నా ఆశయము మాత్రమే కాదు. అలా జరుగ గలదనేది నమ్మకం కూడా, ఇది పండితులకు సంబంధించిన పుస్తకము మాత్రమే కాదు. అందరూ తెలుసు కొన దగిన జ్ఞానబోధిని. అందరి ఆసక్తితో గోరంత కొండంతగా ఎదగగల శతకము.

ఇందలి సమగ్ర సత్యాన్ని నేను చెప్పడంకన్నా ఆసక్తి పూర్వకంగా మన మందరము తెలుసుకో గలమని ఆశిస్తూ.

A. కృష్ణమూర్తి,
Manager
State Bank of Hyderabad,
Sadasivpet Br. (099),
(Dist. Medak A.P) Pin. 502 291.

కవితల కల్పవృక్షమా నీకు అభివందనం

కారు చీకటిలోన కాంతిలా నీకలంలో
పురాణ్ నీ హస్తాక్షర 'హృదయ నినాదాల కవితా సంపుటి కవితాలా'
రిఖం వంటి ప్రక్రియకు ప్రాణం పోసిన శ్రీశ్రీ అవార్డు గ్రహీత
శ్రీ- శక్తిత్వసిరులే మీ శ్రీముఖ వర్షప్పులో ఆనందం.
సాక్షీపుణను పఠనం చేయగల ఓ సాహితీ యువరత్న
నామమవతారం తెల్లవారెను తెనాలియందు
సాహిత్యాల ప్రపంచమంతట వెలుగొందును త్వరలో కాపూరి కలం కలకాలం.

చంద్రునికి ఒక నూలుపోగువలె
చందన హృదయుడు కాపూరి కేమివ్వను.
ఆరు పంక్తుల ఆదర్శ హృదయం
అనురాగంతో అఖండఖ్యాతికి ఓ
అంచెలంచెలుగా అందరినోట ఓ రిథంలా
వినిపించాలి కాపూరి పాట

ప్రేమతో

కట్టకోట రాందాస్
అధ్యక్షులు

వి.శ్రీనివాస్
కోశాధికారి

ఇ.తిరుమలయ్య
ఉపాధ్యక్షులు

మంజీర సమైక్యత కళానికేతన్
రి.నం. 4374-97 (ఆ.ప్ర)
2-2-43, కుమ్మరి వాడ, సదాశివపేట,
మెదక్ , జిల్లా, ఆ.ప్ర.

నవోదయ యూత్ అసోసియేషన్

అభినందనం

కాపూరి శ్రీనివాస్ కవి 'హృదయ వివాదాలు' అనే కవితా సంపుటిని 1994 సం॥రములోనే సాహితీ పరులకు, కవితా ప్రియులకు అందించారు ఇంకా ఆయన హస్తాక్షర సంపుటాలు, (కవితలు, కథలు, నాటికలు, వ్యాసములు, గేయాలు వగైరా) త్వరలో వెలుగుచూడబోతున్నాయి. మహాకవి దాశి. నారాయణ రెడ్డి గారి ఏకలవ్య శిష్యుడై ఆయన ఆశీస్సులను దండిగా పొందిన వర్ధమాన సినీ గేయరచయిత కాపూరి శ్రీనివాస్. ఆయన మా సదాశివపేటకు వచ్చి 8 సంవత్సరములు కావొస్తున్నప్పటికీ, ఎవరూ చేయలేని నూతన ప్రక్రియను చేపట్టాడు. అవి తాళపత్ర గ్రంథాలు. తెలుగు సాహిత్యానికి అసలే తెలియని అరు తాళపత్ర తాటాకుల గ్రంథాలను సేకరించి పత్రికల్లో వ్యాసాలుగా రాసి ఎన్నో బిరుదులు సన్మానములు అందుకున్న సాహితీ యువరత్న, కవిరాజ శ్రీశ్రీ అవార్డుగ్రహీత చి॥కాపూరి శ్రీనివాస్. మొదటి 1320(23) సంగత శుభాంకుడనే మహాకవి రాసిన శుభాంకలింగ శతకముపై పరిశోధన గావించి మా సదాశివపేటకే కాకుండా యావత్ ఆంధ్రదేశంలోనే మణిపూస అయిపోతారని మనస్ఫూర్తిగా ఆయనను ఆశీర్వదిస్తూ మా 'నవోదయ యూత్ అసోసియేషన్' తరఫునుంచి ఈ గ్రంథాన్ని వెల్వరుస్తున్నందుకు ఆనందాన్ని తెలుపుతూ శ్రీనివాస్ మరెన్నో గ్రంథాలను రాయాలని వెలుగులో వెలుగై వెలగాలని ఆ సరస్వతీ దేవిని ప్రార్థిస్తున్నాను.

పి.హెచ్. నరేందర్ గౌడ్,
స్థాపక అధ్యక్షులు,
నవోదయ యూత్ అసోసియేషన్,
సదాశివపేట.

జి. లక్ష్మణ్ బాబు,
కార్యదర్శి.

SAI - RAM

నాపలుకు

నాటి ఆదికవి, వాగనుశాసనుడు నన్నయ్య భట్టు నుంచి నేటి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత మహాకవి డా॥సి.నారాయణరెడ్డి గారి వరకు ఎంతో మంది ఎన్నో ప్రబంధ కావ్యాలను గ్రంథాలను వ్రాశారు, వ్రాస్తున్నారు. ఆ గ్రంథాల రచనా తెలుగులో కృత కృత్యు లౌతున్నారు. దినదిన ప్రవర్ధ మానంగా పరమపద సోపానం అధిరోహిస్తున్నారు. మరికొంత మంది సమాజ శ్రేయస్సు, కష్టానష్టాలను దృష్టిలో పెట్టుకొని శతకాలు రచించారు. శతక వాఙ్మయం ఋగ్వేద కాలంనుంచే ఉన్నదనటానికి దాఖలాలు ఉన్నప్పటికీ అట్టి శతకాల రచనా కాలంలో లౌకిక సంస్కృతమున 'మయూరుడు' అనే కవీశ్వరుడు వ్రాసిన 'సూర్యశతకం' మొట్ట మొదటిదని చరిత్రతెలుపుతోంది అలాగే భర్తృహరి హస్తాక్షర 'సుభాషిత త్రిశతి' కూడా సుప్రసిద్ధమైనదే.

తెలుగు పదాల మధురత్వం కలిగి తెలుగు అర్థ భావాం ధనం తో గుబాళించు సుప్రసిద్ధ రచనే శతకమని నా అభిప్రాయం. అలాంటి అగ్రశ్రేణి కవులలో 'శరభాంకుడు' అనే కవి కూడా 'శరభాంక లింగ శతకం' అనే గ్రంథాన్ని రచించాడు. తెలుగు సాహితీ లోకానికి అందగా (అసలే) తెలియని శరభాంకుడనే 12వ శతాబ్దపు మహాకవి 'శరభాంకలింగమా' అనే మకుటంతో శతకం రాసినాడు. ఈ శరభాంక లింగ శతకం 1771 సం॥ల్లో అళ్వాపురంగానూ 1832 వ సం॥ల్లో శ్రీరంగపురం (సోమయాజులు పేట) గాను, మరికొంత కాలమునకు అనగా 1888వ సం॥న సోమన్న పేట సంస్థానాధీశులు సదాశివ రెడ్డి గారు 'సదాశివపేట' గా స్థిర నామం చేసి ముగ్గు పోసిన ఈ పట్టణంలోఆధ్యాత్మిక వాదులు గోరేగట్టు మరెప్ప గారి ఇంట్లో ఈ తాళపత్ర గ్రంథమైన శరభాంక లింగ శతకం లభ్యమవటం మన అదృష్టం. సాహిత్యలోకానికి ఒక శుభదినం. దీనిని గురించి నాలుగు మాటలు.

ఇందులో చాలా వేదాంత విషయాలపై సమాచారం ఉంది. ఈ శతకాన్ని శరభాంకుని కవి యొక్క, కథ జీవిత వివరాలతో శ్రమించి, పరిశోధించి వ్రాసినాను. టీకా తాత్పర్యాలతో ద్వితీయ సంపుటిలో ప్రచురించగలను. ఈ గ్రంథంలోని 102వ పద్యం మాత్రం 'పెమ్మయ్య సింగధీమణి' అనే మరొక శతకంలోనూ ఉంది' భక్తులు గ్రహించండి.

వాసన లేని పువ్వు, బుధ వర్గము లేని పురంబు, నిత్యవి
శ్వాసము లేని భార్య, గుణవంతుడు గాని కుమారుడున్, సద
భ్యాసము లేని విద్య, పరిహాసము లేని ప్రసంగ వాక్యమున్,
గ్రాసము లేని కొల్వు, కొరగానివి పెమ్మయ్య సింగ ధీమణీ!!

- పెమ్మయ్య సింగ ధీమణి (శతకం)

వాసన లేని పువ్వు బుధ వర్గంబు లేని పురంబు
భక్తి విశ్వాసము లేని భార్య గుణవంతుడుగాని కుమారుండున్
సదభ్యాసము లేని విద్య కుశలప్రసంగము లేని సత్సంగమున్
కొరగానివి ఇవి సెమ్మయ్య దేవుని సన్నుతశరభాంక లింగమా!!

శరభాంక లింగ శతకంలోని 102 వ పద్యం.

ఈ శరభాంకలింగ పద్యాలను పాఠ్యగ్రంథాలుగా చేస్తే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (ఎడ్యుకేషనల్ డిపార్ట్‌మెంట్) వారికి వినయ పూర్వకంగా విన్నవించుకుంటున్నాను. నేను సేకరించిన ప్రాచీన తాళపత్రగ్రంథాలు ఆరు ఈ గ్రంథమే కాకుండా ఈ పట్టణంలో మనకు, మన తెలుగు సాహిత్య సమాజానికి, తెలియని మరికొన్ని తాళపత్ర (తాటాకుల) గ్రంథాలు, చేతి వ్రాతతో లిఖించిన అలక్ష్య గ్రంథాలు లభ్యం కావటం నూతన గ్రంథాల కోసం ఎదురు చూసే ఆంధ్ర సాహితీ లోకం అదృష్టమేమో ! నా సాహిత్యాభిలాషను పురస్కరించుకొని, కొన్నిసంవత్సరాల నుండి పూర్వపు గ్రంథాలను వెలికి తీసి పాఠక లోకానికి అందించాలనే ఆకాంక్షతో కృషి చేస్తున్నాను ఇది డబ్బుతో కూడుకున్నదని కాని నాకు సహకరించే వారే లేరేమో ఈ కృషిలో ఇప్పటి వరకు ఎన్నో గ్రంథాలను సేకరించటం జాగృతి, విశ్వరచన, వ్రత, మరి కొన్ని పత్రికల ద్వారా వ్యాసములుగా రాయటం జరిగింది. ప్రస్తుతం ఈ తాళపత్ర గ్రంథాలను పరిశోధించి వాటి చరిత్రలను ముద్రింపజేసి, ఆన సాహిత్య ప్రియులకు అతి త్వరలో అందజేయాలని ఆదుర్దా పడుతున్నాను.

నా కృషిలో ఆర్థికంగా కొంత సహాయం చేస్తున్న మా సదాశివపేట ప్రముఖులను M.R.F. మిత్రులను మరిచిపోలేను. ఈ కృషిలోనే నాకు అండదండలుగా వుంటున్న నా శ్రేయోభిలాషులందరికీ ఈ గ్రంథమునకు సందేశాలు ఆశీస్సులు - ముందు మాట ప్రస్తావికలు అందించిన మహాను భావులకు వందనములు.

శ్రీ వాగ్దేవీ నమోస్తుతే

మీ

కాపూరి శ్రీనివాస్.

సదాశివపేట

1-5-98

ఆర్థిక సహాయం అందించిన దాతలు

1.	K. హేమచంద్ర శర్మ గారు	3,000-00
2.	S. మోహన్ బాబు పిపి విద్యార్థి గారు	1,000-00
3.	B. అశోక్ కుమార్ (పిపి దర్శకులు) గారు	1,000-00
4.	K. శ్రీదేవి శరత్ కృష్ణ (పిపి విద్యార్థి) గారు	1,000-00
5.	నాగ భూషణంగారు	201-00
6.	కటకం వీరేశలింగం గారు (Iron & Hardware shop)	100-00
7.	కటకం రమేష్ గారు	100-00
8.	B. రాజా నాయుడు గారు (సింగర్) ప్రియదర్శిని	200-00
9.	డా॥ జమ్మా గారు (ESI డాక్టర్)	100-00
10.	శ్రీ శశాంక్ ఫైనాన్స్ సంగారెడ్డి	101-00
11.	గౌతంరాజ్ గారు (Asst. Prodn Manager, MRF)	100-00
12.	A. అంజయ్యస్వామి గారు (MRF)	100-00
13.	బాల థామస్ గారు (MRF)	50-00
14.	T. వెంకటేశ్వర్లు గారు (MRF)	50-00
15.	G. మల్లప్ప గారు (MRF)	50-00
16.	A. అంజయ్య గారు (MRF)	50-00
17.	N. విజయకుమార్ గారు (MRF)	50-00
18.	L. లక్ష్మారెడ్డి గారు (MRF)	50-00
19.	N. అశోక్‌రెడ్డి గారు (MRF)	50-00
20.	A. నరసింహారెడ్డి గారు (MRF)	50-00
21.	B. వెంకట నర్సయ్య గారు (MRF)	50-00
22.	M. సంగయ్య స్వామి గారు (MRF)	50-00
23.	V. రమేష్ గారు (MRF)	51-00
24.	T. సురేందర్ గౌడ్ గారు (MRF)	51-00
25.	శివకుమార్ గారు (CBI Constable)	51-00
26.	C. సుధాకర్ రెడ్డి గారు (E.S.I)	51-00

తప్పు ఒప్పుల శీర్షిక

1. మొదటి పద్యం 1వ లైనులో శ్రీరమ
2. రెండవ పద్యం 4వ లైనులో 'పర్యుథా'
3. రెండవ పద్యం 5వ లైనులో 'ధాటి వెరింగ'
4. 3వ పద్యం 4వ లైనులో 'విహీన సంధులంటు'
5. 4 పద్యం 2వ లైనులో - మిధ్యాన
6. 20వ పద్యం 3వ లైనులో - ధాటి
7. 20వ పద్యం 6వ లైనులో - కాష్ఠ
8. 23వ పద్యం 2వ లైనులో - క్రోధన
9. 24వ పద్యం 1వ లైనులో - గజాముఖ్యవి
10. 25వ పద్యం 5వ లైనులో - హారిఖ్యగిరి
11. 29వ పద్యం 2వ లైనులో - హర్షము
12. 33వ పద్యం 6వ లైనులో - విధించునో
13. 35వ పద్యం 7వ లైనులో - ధరమూర్తురయూ
14. 39వ పద్యం 5వ లైనులో - మరిక్యమీద
15. 44వ పద్యం 6వ లైనులో - విజ్ఞాన
16. 44వ పద్యం 6వ లైనులో - వర్ణ
17. 45వ పద్యం 6వ లైనులో - రత్నమయూ
18. 48వ పద్యం 4వ లైనులో - ధారిక్
19. 50వ పద్యం 2వ లైనులో - ఆధింపగ
20. 56వ పద్యం 1వ లైనులో - సిద్ధమర
21. 57వ పద్యం 2వ లైనులో - మహా
22. 65వ పద్యం 1వ లైనులో - అరవిందిర
23. 67వ పద్యం 1వ లైనులో - పరిగెం వాని కందము
24. 86వ పద్యం 3వ లైనులో - భాగ్యమదాంధుల
25. 96వ పద్యం 4వ లైనులో - విస్మరింబుచిరి
26. 98వ పద్యం 1వ లైనులో - మణికర్ణిక
27. 102వ పద్యం 3వ లైనులో - పద్మాన్యానము

కవి శరభాంకుని కథా జీవిత వివరణాదుల చరిత్ర.

(1 లింగాధారణ చంద్రిక, 2. కాన్‌గల్లు, శాసనాల ఆధారంగా)

కవి శరభాంకుడు 1296 నుండి 1323వ సం॥ వరకు పరిపాలించిన రెండవ ప్రతాప రుద్రదేవ మహారాజు ఆస్థానమున ఉండెను. (అయితే శా.శ. 1205 నుంచి 1282 అగును) ఈ కవి 1240వ సంవత్సరమున జన్మించినట్లు తెలుస్తుంది.

ఈ కవియొక్క తల్లిపేరు పార్వతీ దేవి తండ్రి శివలింగయ్య. వీరు కౌశిక, గోత్ర వీరశైవులు, యజుశ్శాఖ వారు మరియు ఏకశిలా నగర నివాసులు. వీరశైవ ప్రతిష్ఠను, శైవ ధర్మములను దశదిశలా చాటి చెప్పిన అనుపమాన, శివపూజా దురంధరులు, సత్కావ్యామలా కోమల పద నిక్షేపన, లలిత భావాలంకృత, కవితా వనితా, స్వయం కృతాపాణి గ్రహణ పట్టభద్రులు, అత్తలూరి పాపయ్యారాధ్యకవి ఈ శరభాంక కవి మహాత్ముని, వంశ సుధారాశి యందు జన్మించినట్లుగా తెలియుచున్నది.

శరభాంక కవి వంశస్థులు, తెలంగాణాలోని కరీంనగర్ జిల్లా యందు దక్షిణ కాశి అనబడే భీమకవి జన్మస్థానమగు వేములవాడ మండలము నందు మరియు వరంగల్ జిల్లాయందు ఇప్పటికీ ఉన్నట్లు తెలియుచున్నది. ఈ కవీంద్రుడు మొదటి పద్యమునందే, తన గురువైన శ్రీరమానాథునకు మ్రొక్కి సిద్ధులకు వందన మొనర్చి పిమ్మట శ్రేష్ఠ దైవములను స్మరించెను. ఈ వీరశైవ శిఖామణి వీరశైవుడగుటయేకాక శ్రీరమానాథ సిద్ధుని ప్రియశిష్యుడై అష్టసిద్ధుల యందు ఆరితేరిన వారు అంతేకాక వాటిని అప్పరప్పూరూ ప్రయోగించి ప్రసిద్ధిగాంచారు. వేముల వాడ భీమకవి వలె శివామృగమున అడివడి ఆటగా పాడినది పాటగ అగునట్లు చేయుగల సమర్థుడు.

కొంతకాలం రెండవ ప్రతాపరుద్ర మహారాజు వద్ద అనగా క్రీ.శ. 1296 నం॥నుండి 1323 సం॥ వరకు (శాలివాహన శకం 1205 నుండి 1282 అగును) కవిగా, ఆస్థాన పండితుడిగా మంత్రి వర్గములోని వారుగా ఏకశిలానగర (నేటి వరంగల్) నివాసియై ఉండెను. అలా కొంతకాలం గడిచిన పిమ్మట ఈ కవి వాన ప్రస్థాశ్రమమును స్వీకరించి, తపస్సుకై అరణ్యానికి వెళ్లెను. ఇలా

కొన్ని సంవత్సరములు గడిచిన పిమ్మట రాజుగారి ఆస్థానమున ఒక రోజున సామంత రాజులందరూ ఉండగా, శరభాంక కవి యొక్క ప్రశంస వచ్చెను. అప్పుడు సామంత రాజులు అందరూ శరభాంకుని పరీక్షించదలచి రెండవ ప్రతాపరుద్ర మహారాజు గారికి వినయ పూర్వకంగా అడిగినారు. మహారాజా శరభాంకుడు కొన్ని సంవత్సరముల నుండి తపస్సు అడవికి వెళ్లి యుండెను. కాని ఇంత వరకూ ఆయన జాడకాని, ఏ విషయముకాని తెలియలేదు అని కొంత మంది ఆస్థానమున రాజు గారిని ప్రశ్నించిరి. వెంటనే రాజు ప్రతాపరుద్రుడు నేనెంత చెప్పినను వినక వానప్రస్థాశ్రమును స్వీకరించుటకై అడవికి పోయెను. అలాంటి శరభాంకుడనే మహావ్యక్తి ఇక లేదు. నా ఆస్థాన మంత్రి వర్గములోని వాడుగా ఉన్నా ఎన్నో సుఖాలు ఉన్నను వాటిని అనుభవించకుండా అన్నింటినీ త్యజించి అడవికి పోయెను. శరభాంకుడన్నా నాకు ఇప్పటికినీ చాలా గౌరవము అలాంటి మహావ్యక్తిని రప్పించి మళ్లీ నా ఆస్థాన మంత్రి వర్గములోని వాడిగా కవి పండితునిగా చేర్చుకొందును అని చెప్పెను. ఇలా కొన్నాళ్ళు గడిచిన తర్వాత ప్రతాపరుద్రుడు (కొంతమంది) శరభాంకున్ని పరీక్షించవలెనని ప్రతిజ్ఞ చేసిరి. వెంటనే ప్రతాపరుద్ర మహారాజు సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన, శరభాంకుని తపస్సును భగ్నపరచి నా ఆస్థానమునకు తీసుకు వచ్చిన వారికి కొన్ని రూకల (ఘట్లు = ఆ కాలంనాటి రూపాయిల పేరు) నాణెములు బహుమానాన్ని ఇస్తానని ప్రధానికి ఆజ్ఞాపించి, చాటింపించెను. ఆ చాటింపు విన్న రెండవ ప్రతాపరుద్ర మహారాజుగారి భార్య రాణి విశాలాక్షి గారి చెలికత్తెలలో ఒకతైన 'చంద్రరేఖ' అను వనిత ప్రతాపరుద్ర మహారాజుగారి వద్దకు వెళ్లి వినయ పూర్వకంగా, మీరు ఆజ్ఞాపించిన (చాటింపు వేయించిన) విషయాన్ని నేను విని మీ వద్దకు వచ్చితిని నేను ఎంతటి కఠిన తపస్వినైనా మోహింపచేసి నంతానాన్ని పొంది మళ్లీ మన ఈ ఏక శిలానగర, రాజ దర్బారునకు శరభాంకునితో రాగలనని ప్రతిజ్ఞ చేసెను. రెండవ ప్రతాపరుద్ర దేవ మహారాజు సంతోషాన్ని పట్టలేక తన మెడలోని స్వర్ణహారమును చంద్రరేఖ కిచ్చెను. ఆవిడకు శరభాంకుని దగ్గరకు వెళ్లటానికి అన్ని సౌకర్యాలను కల్పించెను. చంద్రరేఖ అటనుండి అరణ్యానికి వెళ్లెను. వెతుకుతూ వెతుకుతూ శరభాంకుని సన్నిధికి చేరుకొనెను. శరభాంకుడు తపస్సులోనే విలీనుడై ఉండెను. చంద్రరేఖ నిరాశ నిస్పృహలతో చింతించుచూ కాలం గడుపుచుండెను. శరభాంకునకు సేవ సుశ్రూశలు ఎంతో వినయ విధేయలతో చేయుచుండెను. చంద్రరేఖ అపురూప సుందరి లావణ్యవతి వయ్యారాలొలికే హంస నడకల, ఆడుగుల సవ్వడికి, మహామహామంద యువరాజులే ఆమె ధ్యానలో మైమరచేవారని ఆమె అభిప్రాయం ఆమె ఎన్ని సంగీత సాహిత్య

కలు, నాట్యములు ప్రదర్శించినను లాభం లేకపోయెను. నిరాశ నిస్పృహలతో ఉండెను. కొన్ని రోజులు అలాగే గడిచెను. చంద్రరేఖకు మరల ఒక ఆలోచన స్ఫురించెను. శరభాంకుడు తినే ఆహారముపై యోచించెను. ఆయన తినే ఆహారము కందమూలాదులు, ఆకులు. వీరు సాత్వికమైన ఆహారముతో కాలమును గడిపేవారు. చంద్రరేఖ ఆలోచించి, రజోగుణ సంబంధమైన ఆహారమును తినిపించిన యెడల మోహము కలుగునని ఆలోచించెను. అప్పుడు చంద్రరేఖ కందమూలాదులకు ఆకులకు ఉప్పును రుద్ది తినిపించసాగెను. ఇలా కొంతకాలం గడచిన పిమ్మట ఆయన నుండి కొన్ని విలాసాలతో వశపరచుకొనెను. ఈ ఆలోచనతో ఆమె జయం పొందింది. ఒక మగపిల్లవాడు పుట్టెను. (షణ్ముఖలను, భుజించనేర్పెను). చంద్రరేఖ మళ్లీ ఒక పురుష సంతానం కావలెనని ప్రయత్నించెను. ఆ ప్రయత్నంలోనూ ఫలీకృతురాలైంది.

ఇద్దరు మగ పాపలతో ఉన్న చంద్రరేఖ ఆ తరువాత రెండవ ప్రతాపరుద్ర మహారాజునకు కబురంపెను. అప్పుడు రాజు సేవకులతో రథము పంపెను. చంద్రరేఖ శరభాంకుడు, ఇద్దరు పిల్లలతో అడవి నుండి రాజధానికి చేరుకొనిరి.

రాజ దర్బారులో రెండవ ప్రతాపరుద్ర మహారాజు సామంత రాజులందరూ ప్రవేశించిరి. అందరూ తమ తమ ఆసనములపై కూర్చొని యుండిరి.

శరభాంకునకు రాజుగారు వినయ విధేయలతో సింహాసనముపై కూర్చొబెట్టి జలాభిషేకము, పాదాభివందనము గావించెను. శరభాంకుడు రాజు నుద్దేశించి "మహారాజా వైభందులకు మీరు రప్పించినారు. కారణమేమి అని అడిగెను. అప్పుడు రాజు ఓ మహానుభావా! మీలాంటి మహానుభావులకు మేమేమి చెప్పగలము. ఈ రాజ్యములో ప్రజలు మీ గురించి ఏవో మాట్లాడుకొనుచున్నారు. ఆ మాటలను విని బాధపడి నేను మిమ్మల్ని, పిలిపించవలసి వచ్చింది. మీరు ఒక కన్య (యౌవ్వనవతి)తో కాలము గడుపుచూ, ఇద్దరు మగ పిల్లలను కన్నారని ప్రజలు ఘోషించుచున్నారు. ఇది ఎంత వరకు నిజమైనదని తెలుసుకొనవలయునని మహారాజు శరభాంకున్ని ప్రాధేయపూర్వకంగా అడిగినాడు. మహారాజుగారి ప్రశ్నకు అప్పుడు శరభాంకుడు ఆసనముపై నుండి లేచి సభా మధ్యమ ప్రాంగణ మందు నిల్చొని చంద్రరేఖ కన్న ఇద్దరు పిల్లలను తన రెండు హస్తములతో పట్టుకొని "గారడి మంత్ర సిద్ధుదుర

గంటులచే గరిపించుతున్న తద్వార విషంబులెక్కువట కుంభినిలో శివ మంత్ర సిద్ధుడై జారవినోది విషయ సంగతి జెందిన జెందుగాక యీ పూరిత మోహ పాశముల బొందదయా శరభాం లింగమా" (56) ఈ తీరు పద్యమును చదువుతూ ఆకాశానికి ఆ ఇద్దరు పిల్లలను ఎగురవేసె వెంటనే ఆ ఇద్దరు పిల్లలు అదృశ్యులైనారు.

రెండవ ప్రతాపరుద్రదేవ మహారాజు సామంత రాజులందరూ భయభ్రాంతులై శరభాంకు పాదములకు నమస్కరించి మేము అజ్ఞాన దశతో చేసిన పొరపాటును క్షమించమని వేడుకొన్నా సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన నన్ను ఇలా పరీక్షించడం ధర్మమా అని, ఒకే ఒక వాక్యం పలి మళ్లీ అరణ్యానికి వెళ్లిపోయాడు. మహాత్ములను, విషయ వాసనలను, జయించిన సిద్ధులను ఎప్పుడైనా పరీక్షించ కూడదుగదా ! ఇది జరిగిన రెండు సంవత్సరాల కాలంలోనే అనగా శా (క్రీ.శ.) 1323వ సం॥ రెండవ ప్రతాపరుద్రుడు ఢిల్లీ రాజునకు బంధీ అయ్యెను.

మళ్లీ ఆవేదనతో, బాధపడుతూ శరభాంకుడు అడవిలో నుంచి అమరదూరం ప్రతాపరుద్రుణ్ని చూస్తూ బందీగా తీసుకొని పోతున్న అతనిని చూసి

"చాపముగా సహాయమును జక్రిని బాణంగాగ,
వారిగ బావదురమ్ముగా వస్త్రితల సంత్రిపురంబుల గాల్చ
వేమహో దీపిత తీవ్రకోపమున దేవత లెల్లను తింప
నాటిలిల్ పాపపు ఢిల్లి మీద దెగలావగదే శరభాంక లింగమా !!

అని పద్యాన్ని పూరించి శరభాంకుడు కూడా విశ్వేశ్వర శివ దేశికులతో కలి ప్రయాణమయ్యెను. శరభాంకునకు ఢిల్లీ పట్టణం మీద ఇంత కోపం వచ్చిందనడానికి పద్యమే సాక్ష్యం. ఇందులో శరభాంకుడు పద్యము వెలుపల చకారమును అరవ చో హారమును 11వ చోట కకారము నుంచి ఢిల్లీ పట్టణమును తిట్టినట్లు పై పద్యం చెప్తోం ఏమైనప్పటికినీ శరభాంకుడు కూడా వేముల వాడ భీమకవివలె ఉద్దండకవి అని శాపాను సమర్థుడని శివానుగ్రహపాత్రుడనియు తెలియుచున్నది.

కవి శరభాంకుడు శరభాంక లింగ శతకమే కాక దక్షయజ్ఞ వర్ణనము కూడా సంస్కృ పద్యాలలో పూర్తిగావించి శా.శ. క్రీ.శ. 1326వ సం॥న తనువు చాలించెను. రెండవ ప్రతాప రు దేవ మహారాజు మరణించిన మూడు సంవత్సరములకు శరభాంకుడు సిద్ధిపొందెను. ఇక్క

ఈ విషయం చెప్పటం తప్పనిసరి ఎందుకంటే శరభాంకుడు సన్యాసాశ్రమాన్ని స్వీకరించక ముందు కవి తన పేరుతోనే "శరభాంక లింగమా !" అనే మకుటంతో శతకంలోని కొన్ని పద్యాల రనే చెప్పినట్లు ఆ తర్వాత చివరిదశలో శతకాన్ని పూర్తిగావించినట్లు తెలుస్తుంది. అంతేకాక దక్షయజ్ఞ వర్ణనను కూడా సంస్కృత పద్యాలలో చెప్పాడని ప్రతీతి. (శరభం = వృషభం. శరభాంకలింగమా !, వృషభాన్ని అధిరోహించిన శివుడా !) ఓ ఆంధ్రదేశ ప్రజలారా పాఠకులారా ఈ అమూల్య శతకము ఇంత వరకూ ముద్రింపబడకుండుట, పాఠకుల దురదృష్టము. అందులో ఏవేని పొరపాట్లు ఉన్ననూ వెంటనే తెలిపి కృతార్థున్ని చేయగలరని ప్రార్థన. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలోనూ తంజావూరు సరస్వతీ మహల్ లైబ్రరీలోనూ శరభాంకుని పద్యాలు కొన్ని మాత్రమే ఉన్నట్లు మిత్రులవల్ల తెలిసింది. అయితే మహాకవి ఆరుద్రగారు తన సమగ్ర ఆంధ్ర సాహిత్యం' 3 నందు, ఈ శరభాంక లింగ శతకములోని 5 (అయిదు) పద్యాలను వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ 'చాటు పద్యమణిమంజరి" మొదటి భాగం నందు ఉదహరించారని మరియు వావిళ్లవారు (రామశాస్త్రులు & సన్స్) 1928 సం॥లో నీతి శతక సంపుటములో ఈ శతకాన్ని ప్రకటించారని పేర్కొన్నారు. పుట నెం. 51, 52) "అయితే అందులో శరభాంకుడు ఏ శతాబ్దియో, ఏ రాజు ఆస్థానమున ఉండెనో ఆయన జీవిత కథా వివరణాదులను తెలియజేయలేదు". సాహితీ ప్రియులు శ్రీ గోరేగట్టు శరణప్ప తండ్రి మరెప్పగారి వద్ద లభ్యమైన కవలు తాళపత్ర (తాటాకుల) గ్రంథ ప్రతిలో కవి శరభాంకుడు 102 పద్యాలను తన జీవిత కథను రాసినారు. ఏది ఏమైనప్పటికినీ శరభాంకుని చరిత్రను శరభాంకలింగ శతకమును సమగ్రంగా పరిశీలించి, పరిశోధించి శ్రమించి వ్రాయటం జరిగింది. ఈ శరభాంకలింగ శతకము (పుస్తకం) యొక్క సర్వ హక్కులు శ్రీ గోరేగట్టు శరణప్పగారివి. వారి అనుమతి లేనిది, ఇంతకు ముందు ఎవరైనా ప్రచురించినను, ఇక నుంచి మాత్రం వారి అనుమతి పొందవలసినదిగా కోరుచున్నాను.

- కొప్పూరి శ్రీనివాస్.

II

రెండవ ప్రతాపరుద్ర మహారాజు రుద్రమదేవి యొక్క దౌహిత్రుడు. (ముమ్మడమ్మగారి కుమారుడు) ఈ రాజు శాలి వాహన శకం 1205 సం॥లో సింహాసనారూఢుడైనాడని ప్రతాప చరిత్ర తెలుపుతున్నది. అనగా క్రీ.శ. 1283 సం॥ అగును. అయితే చరిత్రకారులు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చరిత్రను పూర్తిగావించారు. చిలుకూరి వీరభద్రరావు గారు రాసిన ఆంధ్రుల

చరిత్ర కాకతీయాంధ్ర రాజయుగ చరిత్రము 5వ సంపుటమునందు క్రీ.శ. 1265 మొదలు 13
సం॥ వరకు పరిపాలించిన జీవితకాలమని అలాగే దేవులపల్లి రామానుజరావుగారు రాసి
పారవ్వత నవనీతం అనే గ్రంథంలో గణపతి దేవునకు ప్రధానిగా ఉండిన శివదేవయ్య 125
1320 కాలం వారని పేర్కొన్నారు. అంతేకాక శివతత్వ రసాయనం వ్రాసిన విశ్వేశ్వర శివదేశికు
1200 సం॥ ప్రాంతం వారని చెప్పారు. 1) అంతేకాక రెండవ ప్రతాపరుద్ర మహారాజు ఢిల్లీ మల్లా
పరాజయమునకు నిరుత్సాహపడక మరల విశేషసైన్యమును పంపించెను. ఆ యుద్ధము
రెండవ ప్రతాపరుద్రుడు బందీ అయ్యెను. ఇది క్రీ.శ. 1323 సంవ సంభవించెను. 2) ప్రతా
రుద్రుని బందీగాగొనిన మల్లాను ఢిల్లీ ఆజ్ఞ ప్రకారము ప్రతాపరుద్రున్ని విడిచి పుచ్చెననియ
ప్రతాపరుద్రుడు గోదావరి తీరమున కాళేశ్వరము అనుచోట మరణించెనని ఈ కావ్యము
తెలిపెనవి. ఇది సత్యమనుటకు ఆధారములు లేవు. ప్రతాపరుద్రుడు క్రీ.శ. 1323వ సం॥న ఢి
పురమునకు బంధీగా గొని పోవునపుడే మార్గమధ్యమున మరణించెనని కొందరు చరిత్రకారు
అభిప్రాయం. ఈ అఖ్యానములు ప్రతాపరుద్రుడు బంధవిముక్తుడైన మూడు మాసము
తర్వాత మరణించెనను అంశమును స్పష్టపరచుచున్నవి. ఎందుకంటే రెండవ ప్రతాపరు
మహారాజుగారి తల్లి వేయించిన కలువచేరు శాసనము కూడా ఈ అంశమును బలపరచుచున్న
3) అంతేకాక మరో చరిత్రకారుడి అభిప్రాయం ఈ విధంగా చెప్పుచున్నారు. ప్రతాపరుద్రు
బందీగా ఢిల్లీకి తీసుకొని పోయువారని విద్యానాథుడు బైరాగి వేషంలో ఢిల్లీ నుంచి ప్రతాపరుద్రు
బంధవిముక్తుణ్ణి చేసి తీసుకువచ్చివారని చెపుతున్నారు. అయితే ఢిల్లీ సేనలు చెరపట్టి రెం
ప్రతాపరుద్రున్ని తీసుకువెళుతూ ఉన్నప్పుడు అతని పరివారంగా వెళ్లిన వాళ్ల జాబితా కూ
స్పష్టంగా ఉంది.

రాజుతో వెళ్ళినవారు	సంఖ్య
1. ఊడిగంబుల వారు	వేయివ్వేనూ
2. పరిహాసకులు	పలుబదిమం
3. శాఖ వెళ్లి మల్లికార్జునుడు మొదలు విద్వాంసులు	మూరుమంది
4. ఉత్తమాశ్వంబులు :........................	ఇన్నూరు
5. గజంబులు (గుర్రాలు)	ఎనిమిది మా
6. శివదేవయ్య "శరభాంకుడు" మల్లికార్జునుండు రంగనాథుండు	ఇన్నూరు కవీశ్వరు

